News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :172 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# నేడే కాంగ్రెస్ మహాధర్నా

రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీలో సీఎం, పీసీసీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం

హాజరుకానున్న రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి పార్టీల ఎంపీలు

ఢిల్లీకి చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీసంఘాల ప్రతినిధులు

రాష్ట్రంలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 17న అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతికి పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో భారీ ధర్నా తలపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, పలు బీసీసంఘాల నాయకులు మంగళవారం ఢిల్లీకి తరలివెళ్లారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సోమవారమే కార్యకర్తలతో కలిసి ప్రత్యేక రైలులో చర్లపల్లి నుంచి ఢిల్లీకి బయలుదేరారు. మహాధర్నాను ఉదయం 10:30 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభిస్తారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారు. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న డీఎంకే, వామపక్షాలు, శివసేన యూబీటీ, ఎన్సీపీ(ఎస్పీ), ఆర్‌జేడీ, సమాజ్‌వాదీ తదితర పార్టీల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించనున్నట్లు తెలిసింది.



### దేశవ్యాప్తంగా సందేశం పంపాలని..

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనను జాతీయస్థాయి నమూనాగా మార్చాలన్న ఎజెండాతో తొలి నుంచీ పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ఈ ధర్నాను విజయవంతంగా నిర్వహించి దేశవ్యాప్తంగా ఒక సందేశాన్ని పంపాలన్న కృతనిశ్చయంతో ఉంది. 42% రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం పాస్‌చేసి పంపిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో 12 బీసీ సంఘాలు ఏప్రిల్ 2న జంతర్‌మంతర్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇప్పుడు అదే బిల్లుల ఆమోదం కోసం ఆందోళనకు దిగుతున్నారు. సెప్టెంబరు 30లోపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల అమలు అంశం ఈ బిల్లుల ఆమోదంతో ముడిపడి ఉన్నందున కేంద్రం వెంటనే వాటికి పచ్చజెండా ఊపి రాష్ట్రంలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెంచేందుకు బాటలు వేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చిన సమయంలో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కులగణన చేపట్టడంతోపాటు, జనాభాకు తగ్గట్టు వాటా కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో

వివరాలు 2లో..

## 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు పెంచుతాం

ట్రంప్ మరోసారి బెదిరింపులు



ఇప్పటికే భారత దిగుమతులపై 25 శాతం వాణిజ్య సుంకాలు విధించిన ట్రంప్.. ఇండియాకు మరో షాక్ ఇచ్చాడు. భారత్?పై వచ్చే 24 గంటల్లో వాణిజ్య సుంకాలను గణనీయంగా పెంచుతామని బిగ్ బాంబ్ పేల్చాడు. మంగళవారం (ఆగస్ట్ 5) CNBCకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్యా నుంచి భారత్

వివరాలు 2లో..

## జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

- తాను అమ్మను చూడలేదన్న వెంకయ్యనాయుడు
- ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెల్లడి
- భాష విషయంలో నాయకులు హుందాగా వ్యవహరించాలని హితవు

వివరాలు 2లో..



## సినీ కార్మికుల వేతనాలు పెంచాలి

- టాలీవుడ్‌లో కొనసాగుతున్న కార్మికుల వేతన వివాదం
- సమస్య పరిష్కార బాధ్యత నిర్మాత దిల్ రాజుకు అప్పగింత
- హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెంచాల్సిందేనన్న మంత్రి కోమటిరెడ్డి
- ఢిల్లీ నుంచి రాగానే కార్మికులతో సమావేశమవుతానని హామీ





టాలీవుడ్ సినీ పరిశ్రమలో కార్మికులు, నిర్మాణ సంస్థల మధ్య కొద్దికాలంగా నలుగుతున్న వేతన వివాదంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనే బాధ్యతలను ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు అప్పగిస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సినీ కార్మికుల వేతనాల పెంపు ఆవశ్యకతను నొక్కి చెప్పారు. “హైదరాబాద్

వివరాలు 2లో..

## పార్టీలకు అతీతంగా ధర్నా.. బీసీ రిజర్వేషన్లకు ఎవరూ అడ్డుతగలొద్దు



హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో పార్టీలకు అతీతంగా ధర్నా చేస్తున్నామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం (ఆగస్ట్ 6) ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం (ఆగస్ట్ 5) జంతర్ మంతర్లో ధర్నా ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇతర కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల బిల్లులు ఆమోదం కోసం జంతర్ మంతర్?లో ధర్నా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ధర్నాకు బీజేపీ ఎంపీలు వస్తే ఆహ్వానిస్తామని.. పార్టీలకు అతీతంగా ఈ ధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లకోసం పోరాడుతున్నామని.. బీసీ రిజర్వేషన్లకు ఎవరూ అడ్డుతగలొద్దని విజ్ఞప్తి చేశారు. ధర్నాలో పాల్గొనేందుకు వేలాది మంది తెలంగాణ ప్రజలు ఢిల్లీ తరలివస్తున్నారని.. రేపటి ధర్నా విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రేషన్ దుకాణాల ద్వారా గిరిజన ఉత్పత్తులు



రేషన్ పంపిణీలో నగదు చెల్లింపు విధానం ప్రవేశపెట్టే ఆలోచన ఉందని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం ఆయన ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, తూనికలు,

వివరాలు 2లో..

## మోసగాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు

హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ ఫైర్



హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. న్యాయవ్యవస్థను అవమానించడం సరికాదని.. నాలుగు కోట్ల మంది ప్రజలకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం రిపోర్టుపై మోసగాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ నేతలకు చురకలంటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలంటే బీఆర్ఎస్?కు చులకనభావమని.. ఆ పార్టీ నేతలకు న్యాయవ్యవస్థపై నమ్మకం లేదని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయేలా చేసిన దుర్మార్గులు.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను వెలికితీసిన జస్టిస్ పీసీ ఘోష్?ను అవమానించేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వార్థం కోసం న్యాయ కమిషన్?కు అపార్థాలు అంటగట్టి మరింత దిగజారుతున్నారని నిప్పులు చెరిగారు.

వివరాలు 2లో..

## జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది

- ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదన్న రామానాయుడు
- సాక్షిలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- టిడ్కో ఇళ్లపై రుణం తీసుకుని జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ

వివరాలు 2లో..



## ఏపీ బలంగా పుంజుకుంటోంది... ఈ వసూళ్లే నిదర్శనం

- జూలైలో రికార్డు స్థాయిలో రూ.3,803 కోట్ల జీఎస్టీ వసూళ్లు
- గత ఏడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదు అని లోకేశ్ వెల్లడి
- దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు అని వివరణ

వివరాలు 2లో..



## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- ఈ నిర్ణయంతో జాతీయ సమగ్రత బలపడిందని వెల్లడి
- కశ్మీర్‌లో ఐక్యత, సమానత్వం పెరిగాయన్న పవన్
- 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం
- అభివృద్ధి దిశగా జమ్మూకశ్మీర్, లడఖ్ పయనం



జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సంద ర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం

వివరాలు 2లో..

## ఎవరి కాళ్లో పట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు

- ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే మంత్రి పదవి వచ్చేదన్న కోమటిరెడ్డి
- మంత్రినైతే బాగుంటుందని మునుగోడు ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి కూడా మంత్రి పదవులు ఇచ్చారని విమర్శ



వివరాలు 2లో..

# నేడే కాంగ్రెస్ మహాధర్నా

- మొదటి పేజి తరువాయి

దాన్ని ఆచరణలో పెట్టేపనిలో పార్టీ నిమగ్నమైంది. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో రాజకీయాంశంగా మార్చి అన్ని పార్టీలూ దీనిపైనే చర్చించేలా చేయగలిగింది.

**రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ర్యాలీ**

రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులు ఆమోదించాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్మును కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించిన సీఎం రేవంత్ ఈ నెల 7న అపాయింట్‌మెంట్ కోరారు. ఒకవేళ అపాయింట్‌మెంట్ రాకపోతే రాష్ట్రపతిభవన్ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

**బీసీ సంఘాల మద్దతు**

కాంగ్రెస్ ధర్నాకు బీసీ సంఘాలు మద్దతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ప్రకటించారు. ఆయన మంగళవారం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లులకు ఆమోదం తెలపకుంటే తెలంగాణలో కేంద్రమంత్రుల పర్యటనలను అడ్డుకుంటామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ వస్తుందని ఆశిస్తున్నాం: మల్లు రవి పెండింగ్‌లో ఉన్న బిల్లుల ఆమోదం కోసం విజ్ఞప్తి చేయడానికి రాష్ట్రపతిని కలవడానికి సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఆయన మంగళవారం దిల్లీలోని తెలంగాణభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. 'అపాయింట్‌మెంట్ కోసం రాష్ట్రపతి కార్యాలయానికి ముఖ్యమంత్రి లేఖ రాశారు. అటువైపు నుంచి ఎలాంటి సమాచారమూ రాలేదు. అపాయింట్‌మెంట్ ఇవ్వొచ్చని ఆశిస్తున్నాం. ఎన్నికల వాగ్దానాలను అమలు చేయని పార్టీల గుర్తింపును రద్దుచేయాలని కేటీఆర్ చేసిన డిమాండ్ ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తే మొదట రద్దుచేయాల్సింది భారత రాష్ట్ర సమితి గుర్తింపునే" అని మల్లు రవి మండిపడ్డారు.

# సినీ కార్మికుల వేతనాలు పెంచాలి

- మొదటి పేజి తరువాయి

వంటి నగరంలో జీవించాలంటే కచ్చితంగా వేతనాలు పెంచాల్సిందే" అని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలో దిల్ రాజుకు ఉన్న అనుభవం, అందరితో ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఈ కీలక బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు తెలిపారు. కార్మికులు, నిర్మాతల మధ్య సమన్వయం సాధించి, ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని దిల్ రాజుకు సూచించినట్లు వెల్లడించారు. సినిమా టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నప్పుడు, అందుకు ప్రతిఫలంగా నిర్మాతలు కూడా కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి హితవు పలికారు. తెలుగు చిత్ర పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, అందువల్ల ఈ వివాదాన్ని త్వరగా ముగించడం అందరికీ శ్రేయస్కరమని అన్నారు.

తన ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే నేరుగా సినీ కార్మికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటానని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ జోక్యంతో ఈ వివాదం త్వరలోనే ముగింపు పలుకుతుందని పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# మోసగాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు

- మొదటి పేజి తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలు కాళేశ్వరం కమిషన్ విచారణలో బయటపడ్డాయని.. అది తట్టుకోలేక కమిషన్ ను నివేదిక తప్పంటున్నారని అన్నారు. కాళేశ్వరం కమిషన్ సమర్పించిన నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిందని.. నివేదికలో ప్రభుత్వ ప్రమేయం ఏమి లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. అంతకుముందు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్?పై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాస్తవాలు లేకుండా వండివార్చిన రిపోర్ట్ బయటపెట్టారని విమర్శించారు. దేశంలో గతంలో ఎంతో మంది రాజకీయ నేతలపై ఎన్నో కమిషన్లు వేశారు.. కానీ అవి న్యాయస్థానాల ముందు నిలబడలేదని గుర్తు చేశారు.

కేసీఆర్‌ను హింసించడమే సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశమని.. కేసీఆర్‌పై ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం జరుగుతోంద న్నారు. పోలవరం మూడుసార్లు కుప్పకూలినా వెళ్లని ఎన్డీఎస్ఏ.. మేడిగడ్డలో చిన్న ఘటన జరగ్గానే పిలవకుండానే వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీలో 650 పేజీల కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడి అసలు వాస్తవాలను ప్రజల ముందుంచుతామన్నారు.

# ఏపీ బలంగా పుంజుకుంటోంది... ఈ వసూళ్లే నిదర్శనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది

మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2019 నుంచి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సుమారు 5,600 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు

వచ్చాయని, మరో 66,000 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు కశ్మీర్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు రాజ్యసభలో 125-61, లోక్‌సభలో 370-70 ఓట్ల తేడాతో భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. ఈ నిర్ణయం దేశ సమైక్యతను, రాజ్యాంగ సమగ్రతను కాపాడటానికి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా పవన్ కల్యాణ్ వంటి నేతలు అభివర్ణిస్తున్నారు.

# జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది

జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లులో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... కక్షలు, అక్రమ కేసులు, దాడులు, విధ్వంస పాలన తప్పితే ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. పాలకొల్లు వైసీపీ నేతలు క్రికెట్ బెట్టింగ్ లో దొరికినా, వారి అక్రమ సంపాదన వెలుగు చూసినా సాక్షి దినపత్రికలో ఎందుకు ప్రచురించలేదని రామానాయుడు ప్రశ్నించారు. తాను బాధ్యతతో పని చేస్తుంటే... సాక్షి దినపత్రికలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని

దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ శాఖల నుంచి రూ. 430 కోట్ల పనులు తన నియోజవర్గంలో జరుగుతున్నాయని చెప్పారు. టిడ్కో గృహాల ప్రారంభోత్సవ సభలో స్టేజిపై నుంచి తమను గెంటివేసినప్పుడు సాక్షి పత్రిక ఏమైందని మండిపడ్డారు.

తమపై దాడులు చేసి తమపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర వైసీపీదని అన్నారు. తాము నిర్మించిన ఒక్కో టిడ్కో ఇంటిపై రూ. 3.65 లక్షల రుణం తీసుకుని గత జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.

## ఎవరి కాళ్లో పట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు

మంత్రి పదవిపై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని... కానీ, నియోజకవర్గ ప్రజల కోసం మునుగోడు నుంచి పోటీ చేశానని చెప్పారు. తనకు మంత్రి పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని అన్నారు. మంత్రి పదవి కావాలా? మునుగోడు ప్రజలు కావాలా? అని అడిగితే... తనకు మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని తెలిపారు.

తాను మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి, తన జూనియర్లకు కూడా మంత్రి పదవులు ఇచ్చారని... ఎవరి కాళ్లో మొక్కి మంత్రి పదవి తెచ్చుకోవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. తన నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని చెప్పారు.

## 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు పెంచుతాం

- మొదటి పేజి తరువాయి

చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు ట్రంప్. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని, ఆ దేశంతో వ్యాపారం చాలా కష్టంగా మారిందన్నారు. భారత్ విధించే సుంకాలు చాలా ఎక్కువగా ఉంటాయని.. అందుకే మేం వారితో ఎక్కువ వ్యాపారం చేయమని చెప్పారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని అవకాశంగా మల్చుకుని రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసి వ్యాపారం చేస్తోన్న ఇండియాపై వచ్చే 24 గంటల్లో వాణిజ్య సుంకాలను గణనీయంగా పెంచుతామని ప్రకటించాడు. ఉక్రెయిన్?తో మూడేళ్లుగా యుద్ధం చేస్తోన్న రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తే సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రపంచ దేశాలను హెచ్చరించారు. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోని భారత్.. రష్యా నుంచి అలాగే చమురు దిగుమతి చేసుకుంటోంది. తమ మాట వినని ఇండియాపై కోపం పెంచుకున్న ట్రంప్.. అమెరికాలో భారత దిగుమతులపై 25 శాతం వాణిజ్య సుంకాలు విధించాడు. అమెరికా 25 శాతం ట్రేడ్ టారిఫ్స్ విధించడంతో తలొగ్గిన భారత్.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేసిందని ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. దేశ ప్రయోజనాల దృష్ట్యా రష్యా నుంచి యధావిధిగా చమురు దిగుమతి చేసుకుంటామని స్పష్టం చేసింది. దీంతో మరింత ఆగ్రహానికి గురైన ట్రంప్.. ఇప్పటికే విధించిన 25 శాతం కాకుండా భారత్?పై మరిన్ని సుంకాలు విధిస్తామని హెచ్చరించాడు.

## జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

తన జీవితంలో తాను కేవలం రెండుసార్లు కంటతడి పెట్టుకున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తాను తన అమ్మను చూడలేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రెండోది, తనను బీజేపీ పార్లమెంటరీ పార్టీ

సమావేశానికి పిలిచి ఉప రాష్ట్రపతిని చేసినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తనకు రాజకీయాల నుంచి వైదొలగడం ఇష్టం లేదని ఆయన తెలిపారు. ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి తాను ఇప్పటి వరకు బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెంకయ్యనాయుడు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్ అయిన తర్వాత యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రాసిన 'విలీనం-విభజన-మన ముఖ్యమంత్రులు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకాన్ని నేట

యువత తప్పనిసరిగా చదవాలని ఆయన సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పాలన, వారి గురించి అన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు. వ్యూస్ కోసం మనం న్యూస్ రాయకూడదని అన్నారు. మన అభిప్రాయాలను పంచుకోవడానికి కాలమ్స్ ఉన్నాయని చెప్పారు. భాష విషయంలో నాయకులు చాలా హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. పాత్రికేయంలో కూడా భాష చాలా ముఖ్యమని చెప్పారు.

## రేషన్ దుకాణాల ద్వారా గిరిజన ఉత్పత్తులు

- మొదటి పేజి తరువాయి

కొలతల విభాగం అధికారులతో విశాఖపట్నం కలెక్టరేట్‌లో ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గిరిజన ఉత్పత్తులను రేషన్ డిపోల ద్వారా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈనెల 25న రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడతామని చెప్పారు. ఇప్పటికే రేషన్ తీసుకుంటున్న వారితో పాటు కొత్తగా మంజూరైన వారికి స్మార్ట్ కార్డులు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో దేశంలోనే తొలిసారిగా ఎన్టీఆర్ జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి డిజిటల్ వాలెట్ విధానాన్ని ప్రవేశపెడతామని చెప్పారు. రేషన్ పంపిణీకి సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా గిరిజన ప్రాంతాల్లో 69 సబ్ డిపోలను ఏర్పాటుకు నిర్ణయించామని చెప్పారు.

# బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా.

- అమ్మ పాలు అమృతంతో సమానం.
- బిడ్డకు తల్లి మురుపాలు సంజీవిని లాంటిది.
- తల్లిపాల వారోత్సవంలో- సీడీపీఓ పద్మ శ్రీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఆగస్టు 05,** కొత్తగూడెం మున్సిపల్ పరిధి చిట్టి రామవరం తండా అంగన్వాడి, 1,2. కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు లో భాగంగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సీడీపీఓ పద్మశ్రీ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుంచి తల్లిపాలు రక్షిస్తాయని చెప్పారు. మనదేశంలో పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగుతున్న పసికందులు కేవలం 4 శాతం మాత్రమేనని ఇదే పురుగున్న బంగ్లాదేశ్లో 92 శాతం అని గుర్తు చేశారు. ప్రపంచంలో తల్లిపాలుకు ప్రత్యామ్నాయం లేదని తల్లిపాలు అత్యంత విశిష్టమైనవన్నారు. బిడ్డకు తల్లిపాలు పడితే అటు బిడ్డ, ఇటు తల్లి, అనేక వ్యాధుల నుంచి విముక్తులవుతారని చెప్పారు, బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి నుంచి వచ్చే మురుపాలు అమృతంతో సమానమని, బిడ్డను భవిష్యత్తులో షుగర్, అధిక బరువు, ఆస్తమా, వంటి రోగాల నుంచి కాపాడుతాయి అని చెప్పారు. తల్లిపాలు బిడ్డ ఎంత ఎక్కువ కాలం తాగితే అంత బాగా తెలివితేటలు వృద్ధి చెందుతాయని వివరించారు, తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లిసీడీపీఓ పద్మశ్రీ స్థానిక , అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, డాక్టర్స్ అజయ్, జి ఎన్ ఎం వర కుమారి, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, హెల్పర్లు మీనా, భవాని, తల్లి పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖబర్దార్ : అడ్వకేట్ హరి నాయక్

- లంబడిలా జోలికి వస్తే మాజీ అవుతావ్
- తెలివి లేని తెల్లం, సోయిలేని సోయం ఎన్ని పార్టీలు మారిన బుద్ధి మారదా?:బాణోత్ కిషన్ నాయక్




**సి కె న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ఆదివాసి తెగల మధ్య వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని ఖమ్మం జిల్లా బంజారా అడ్వకేట్ జేఏసీ నాయకులు ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా బంజారా అడ్వకేట్ జె ఏ సి నాయకులు భూక్య హరి నాయక్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు కొందరు కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని వారు ఖండిస్తూ ఒక ఎమ్మెల్యే జిల్లా ముగ్గురు మంత్రులకు తెలియకుండా ఆయన రాజకీయ గురువు శ్రీనివాస్ రెడ్డికి తెలియకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కే తెలియకుండా ఫిటిషన్ వేయగలరా దేనికి ప్రభుత్వం స్పందించి వెంకట్రావు మీద చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వానికి బంజారాల సపోర్ట్ తీసుకుని గద్దెనెక్కి ఇప్పుడు విస్మరిస్తున్నారని బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులు ఇచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని లగచర్ల ఘటన మనసులో పెట్టుకొని రేవంత్ రెడ్డి లంబాడీలను కావాలనే వివక్ష చూపుతున్నారని అన్నారు.

**తెలివి లేని తెల్లం, సోయిలేని సోయం ఎన్ని పార్టీలు మారిన బుద్ధి మారదా?:బాణోత్ కిషన్ నాయక్**

గతంలో ఇలా గిరిజనులలో చిచ్చు పెట్టినందుకె సిట్టింగ్ ఎంపీ గా ఉన్న సోయం బాబురావు ను బీజేపీ టిక్కెట్ ఇవ్వలేదని గత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిస్తే సోయం బాబు రావు ని మాత్రం ఓడించారని బంజారా నాయకులు కిషన్ నాయక్ గుర్తు చేశారు మళ్ళీ అదే విదంగా గిరిజనుల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తే రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.భద్రాచలం ఎమ్మెల్యే ఒక తెలివి లేని తెల్లం అని ఆయన రాజకీయ గురువు మంత్రి పొంగులేటి కి తెలియకుండా చేసారా అని ప్రశ్నించారు

ఈ కార్యక్రమంలో బంజారా సీనియర్ నాయకులు బానోత్ కిషన్ నాయక్ అడ్వకేట్ చేసిన నాయకులు ధరావత్ వీరన్న నాయక్ ధరావత్ ప్రసాద్ నాయక్ జరుపల బాలకృష్ణ నాయక్ భానోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మృతి దేహానికి అంత్యక్రియలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఆగష్టు 05 :** అను సంస్థ తరుపున పిల్లి గోవింద రాజు వచ్చి నా శాయశక్తుల మీద వారికి ఆచారం ప్రకారం అంత్య క్రియలు జరిపి వారికి మోక్షం కల్పిస్తాను అని మాటిస్తున్నా ఈరోజు జ్ఞానాపురం సెయింట్ మదర్ థెరీసా అనాథ ఆశ్రమం సమీపంలో అనాది గా పడి ఉన్న ఒక వృద్ధ మృతదేహం అని తెలియ గానే పెద్దలు ఐతి రవి, ఆర్థిక సహాయం తో మరియు, చావులమధుం హిందూ స్మశాన వాటిక ఇంచార్జి ప్రసన్న కుమార్ సత్తి రాజు, సహాయసహకారం,ల తో ఔర్ హాండ్స్ సంస్థ ప్రతినిధి పిల్లి గోవిందరాజు, చుక్కా శ్యాంసుందర్ రెడ్డి మరియు, కిలాడీ జీవన్ వారి విలువైన సమయాన్ని వెచ్చించి అంత్యక్రియలు స్మశాన వాటికలో జరిపించడం జరిగింది.

# మండల ప్రజా పరిషత్ స్కూల్ లో పుస్తకాల వితరణ



**పలమనేరు ఆగస్టు 5 సి కె న్యూస్:** మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు, పలమనేర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావుచే పుస్తకాల వితరణ.

ఎంపీపీ స్కూల్లో మధుమోహన్ రావు ద్వారా, 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, స్కూల్ హెడ్మాస్టర్ పి చంద్ర తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ....ఇదే స్కూల్లో ఒకటి నుంచి ఐదు వరకు చదివిన మధుమోహన్రావు సామాజిక సేవా కార్యకర్త అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తుంటారని, ఆయన తల్లిదండ్రులు నడిచిన బాటలోనే మధు కూడా నడిచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, తనకున్నంతలో, కార్యక్రమాలు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ...ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసే శక్తి భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని, ఎంతోమంది కోటీశ్వరులు ఉన్న, సమాజ సేవ చేయాలని దృక్పథం కొంతమందికే ఉంటుందని, ఆ కోవలోకే మధుమోహన్ వస్తారని ఆయన తెలియజేశారు.

మధుమోహన్ మాట్లాడుతూ....ఒకటి నుండి ఐదు వరకు నేను చదివిన స్కూలుకు, చిన్నపాటి వితరణ చేయడం నాకు సంతోషాన్ని కలిగిస్తుందని, వేల సేవా కార్యక్రమాలు చేశానని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తి ఆ భగవంతుడు ప్రసాదించాలని, పిల్లలు బాగా చదివి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో, స్కూల్ హెడ్మాస్టర్ పి చంద్ర, టీచర్లు కే రేవతి, ఏఎస్ కళావతి, ఏ లావణ్య, కె హేమలత మరియు మధుమోహన్రావు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్ లాపై సూపర్వైజర్ బక్కమ్మ వేధింపులు మానుకోవాలి

**భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టు) జిల్లా అధ్యక్షులు షేక్ సుభహాన్**



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** కామేపల్లి అంగన్వాడీ ప్రాజెక్ట్ కు సంబందించిన తిమ్మరావుపేట సర్కిల్ సూపర్వైజర్ బక్కమ్మ ఆ సర్కిల్ లో పనిచేస్తున్నటువంటి కొంతమంది అంగన్వాడి టీచర్ లు మరియు హెల్పేర్ లా పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని , తక్షణమే తనపై చర్యలు తీసుకోవాలని , ఈరోజు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టు) ఆధ్వర్యంలో ఆ డిపార్ట్మెంట్ డి డబ్ల్యూ ఓ రాంగోపాల్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది . అనంతరం ఈ సందర్భంగా ఐ యఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభహాన్ మాట్లాడుతూ అంగన్వాడీ కామేపల్లి ప్రాజెక్ట్,తిమ్మారావుపేట సర్కిల్ కు సూపర్వైజర్ గా ఉన్నటువంటి బక్కమ్మ తను చేయాల్సిన ఉద్యోగ బాధ్యతలు మర్చిపోయరని , కనీసం అంగన్వాడి స్కూల్స్ కూడా సందర్శించడం లేదని , అంగన్వాడి టీచర్ మరియు హెల్పర్స్ కు ఇవ్వాల్సిన కనీస గౌరవం కూడా ఇవ్వకుండా ప్రవర్తిస్తున్నారని , అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్ బక్కమ్మకు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయడం లేదని వారన్నారు . అందరినీ సమాన్యాయం చేస్తూ పని చేపించాల్సిన సూపర్వైజర్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని అన్నారు . గతంలో ఇదేవిధంగా ప్రవర్తించి ముగ్గురి ఉద్యోగాలు పోవడానికి ప్రధాన కారకురాలని అన్నారు . తన మాటే శాసనం మని తను చెప్పినట్టుగా ఎవరైనా వినాలని , లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని వారన్నారు . ఒకరితో నన్ను నేను పోల్చుకోను , ఒకరికి నచ్చినట్లు నేను ఉండను , అనే పదాలను వాడుతున్నారని బక్కమ్మ కు మేము ఒకటే చెప్పదలుచుకున్నాం , ఒక ప్రభుత్వ రంగంలో పనిచేస్తూ మతిభ్రమించి మాట్లాడటం మానుకోవాలని వారికి గుర్తు చేస్తున్నాం అని అన్నారు . అదేవిధంగా ఒక కార్మిక సంఘానికి కొమ్ముకాస్తున్నారని అన్నారు . ఇతర కార్మిక సంఘాల కార్యక్రమాలకు వెళ్లిన వారిని లక్ష్యం చేసుకొని వేధిస్తున్నటువంటి పరిస్థితి ఉందని , ఏమి పని లేకపోయినా మీరు అర్జెంట్గా ప్రాజెక్ట్ ఆఫీసు దగ్గరికి రావాలి , మీ అంతు చూస్తా మీరేం చేస్తున్నారాని , రకరకాల పదాలతో దూషిస్తున్నారని అన్నారు . కార్మిక సంఘంలో పనిచేయాలని కోరిక ఉంటే ప్రత్యక్షంగా ఆ సంఘం పేరుతో పనిచేయాలని బక్కమ్మను వారు హెచ్చరించారు . ఇకనైనా సూపర్వైజర్ బక్కమ్మ వ్యవహారశైలి మార్చుకోకపోతే భవిష్యత్తులో బక్కమ్మ పనితీరును ఎండగడుతూ దశల వారి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు . వేధింపులకు గురవుతున్నటువంటి అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్ లకు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టు) ఎల్లప్పుడు , ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఐ యఫ్ టి యు నాయకులు భాను , గౌని మోహన్ రావ్ , పారిజాతం , శిరోమణి , లక్ష్మి , కళ , పద్మ , ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు .

# 35వ వార్డు లో జీవీఎంసీ నిధులతో 80 లక్షల రూపాయలు అభివృద్ధి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఆగష్టు 05 :** ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో ప్రాంతంలో విశాఖ తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీత%శీ%రాజు సుధాకర్ ఆదేశాలతో సుమారు 80 లక్షల రూపాయలు అభివృద్ధి జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లురి భాస్కరరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది కార్యక్రమంలో 35 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొత్స రామిరెడ్డి 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ బత్తి మంగరాజు కోక్లాస్టర్ ఇంచార్జ్ మున్నం బాలాజీ కూటమి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# వీల్ చైర్ అందజేత

**రామకృష్ణకు వీల్ చైర్ అందజేస్తున్న ముజీబ్ ఖాన్, రామయ్య తదితరులు**



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఆగష్టు 05 :** సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అలయన్స్ క్లబ్ (నార్త్) విశాఖ శాఖ ప్రతినిధులు రెండు కాళ్ల కోల్పోయి మంచాన పడిన ఓ వ్యక్తికి వీల్ చైర్ అందజే శారు. విజయనగరం జిల్లా గుర్ల మండలం కెల్ల గ్రామానికి చెందిన అంబల్ల రామకృష్ణ రెండు కాళ్లు కోల్పోయి గత పదిహేనేళ్లుగా మంచాన పడిన విషయం తెలుసుకుని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సభ్యులు విశాఖ నుంచి విజయనగరం జిల్లా గుర్ల మం డలం కెల్ల గ్రామానికి వెళ్లి రామకృష్ణకు వీల్ చైర్ అందజేశారు. క్లబ్ విశాఖ శాఖ అధ్యక్షుడు ముజీబా?న్, రామయ్య సహకారంతో ఉచితం గా మందులు అందజేసి, సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఇమంది ఈశ్వరరావు, సభ్యుడు వీరభద్రరావు, రామకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొలుగుల భాగ్య ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగష్టు ఐదు.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

ఎరుకల హక్కుల. పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బొలుగుల భాగ్యను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు వెలుగు ప్రభాకర్ ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా బొలుగుల భాగ్య మాట్లాడుతూ ఎరుకుల హక్కుల కోసం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తానని పాటుపడతానని రాష్ట్రవ్యాప్తంగా ఎరుకల కుల మహిళలను పెద్ద ఎత్తున సమీకరిస్తానని,నన్ను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు వెలుగు ప్రభాకర్ కు.రాష్ట్ర అధ్యక్షులు దేవరాయ సాయిలు కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాన్పాటి కృష్ణ. ..కు నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ.

- మండల ప్రజలు రైతులు గమనించాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగష్టు 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ 2025-26 వ ఆర్థిక సంవత్సరానికి రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడానికి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మండల వ్యవసాయధికారి అంజనీ దేవి తెలిపారు పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. మండలం కు గాను బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 76,పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 12,రోటోవేటర్స్ 4,సీడ్ కమ్ ఫర్టి డ్రిల్ 1, ట్రాక్టర్ కి సంబదించిన పరికరాలు 3,పవర్ వీడర్ 1,బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్ 1,స్ట్రా బేలర్ 1,బండ్ ఫార్మర్ 1,మొత్తం 101 పరికరాలకు గాను రూ.906000/- ఐదుఎకరాల పైబడి ఉన్న రైతులకు 40 శాతం, చిన్న, సన్నకారు రైతులకి 50 శాతం సబ్సిడీ పై అందజేయడం జరుగుతుందని. రైతులు దరఖాస్తుతో పాటు భూమి పట్టా పాసుబుక్ జీరాక్స్, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ పరికరాలైతే ఆర్ సి జిరాక్స్. పాస్ ఫోటో జత చేసి 14 వ తేదీ వరకు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు

# ఆస్పిరేషన్ జిల్లా నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,** జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ బాటిల్ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి లో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ..

ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మరియు నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ చేపడుతున్నామని, దీని ద్వారా జిల్లా దేశవ్యాప్తంగా ఆదర్శ జిల్లాగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు తవ్వాలి అనే పిలుపుతో జిల్లాలో చేపట్టిన సామూహిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల నుండి ప్రారంభమై జిల్లావ్యాప్తంగా విస్తరించి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా పిల్లలలో పోషకాహార లోపం, ఎనీమియా వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మునగాకు వంటివి ఆహారంలో చేర్చడం ద్వారా ఎనీమియా రాకుండా నియంత్రించవచ్చని వివరించారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి స్మార్ట్ అంగన్వాడీలు, డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వంటివి ఉపయోగపడుతున్నాయని, సిడిపిఓ, సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. రేగళ్ల అంగన్వాడీ కేంద్రంలో గతంలో చీకటి, ఉక్క పోత వల్ల పిల్లలు రావడం తగ్గిపోయిందని, ఇప్పుడు విద్యుత్, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల పిల్లల హాజరు పెరిగిందని వివరించారు.

జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నటువంటి సమస్యలు మరియు వాటి పరిష్కారాలను నివేదికల సమర్పించడం ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. దీని ద్వారా విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి శాఖలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో సమన్వయంగా ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమాన్ని లక్ష్య ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు దేశవ్యాప్తంగా ఆదర్శ అభివృద్ధి జిల్లాగా వినిపించేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఆకాంక్షిత అభివృద్ధి లక్ష్యాల్లో విశేష కృషి చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ( రిటైర్డ్) మరియు ఉద్యోగులకు, సిబ్బందికి 133 మందికి మెడల్స్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వారి సేవలను గుర్తించి మెచ్చుకోవడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ మరియు ప్రణాళిక శాఖ తదితరులు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుధాకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 5.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పైల్వాన్ పురం గ్రామంలో %ఎతీం% పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ ప్రమాద వశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మరణించడంతో వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గౌరవ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల నాయకులు జిల్లా నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని నిరుద్యోగ యువకులు సద్వినియోగ పర్చుకోవాలి.

- జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 05,**
ఏ యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కొత్తగూడెం నందు వివిధ భాగాలలో పనిచేయుటకు మొత్తం 30 ఖాళీలకు గాను ఉద్యోగాలు కల్పించేందుకు ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో 2025 ఆగస్టు ఏడో తారీఖు అనగా గురువారం జాబ్ మేళా ఎంపీడీవో ఆఫీస్ బాబు క్యాంపు కొత్తగూడెం నందు నిర్వహించ బడుతుంది కావున ఈ అవకాశాన్ని 20 నుండి 32 సంవత్సరాల గల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులు తప్పనిసరిగా ద్విచక్ర వాహనం కలిగి ఉండాలి విద్యా అర్హతలు పదవ తరగతి ఇంటర్మీడియట్ డిప్లమా ఐటిఐ చదివి ఉండాలి జీతం 16 వేల నుండి మొదలవుతుంది ఇన్సెంటివ్ అలవెన్స్ ఉంటాయిఅని జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియజేశారు.

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,** ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు మరియు పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమా, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఈ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. పాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

జిల్లాలో 3,36,136 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మరియు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 11వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్పందన, డాక్టర్ మధురం, డాక్టర్ భూపాల్ రెడ్డి, ఎండి ఫయాజుద్దీన్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు క్రింద జోరు వానలో పరదాలు కప్పుకొని ఆపరేషన్

- కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్
- ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్ జి ఆనంద్ రావు పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ వి సంతోష్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,**
ప్రాథమిక పశు వైద్య కేంద్రం రామవరం కొత్తగూడెం మండలం నందు ఒక పెంపుడు కుక్కకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగింది . చెట్టు కిందనే ఆపరేషన్ చేస్తుండటంతో జోరువాన రావడం జరిగింది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై పరదాలు కప్పుకొని ఆపరేషన్ విజయవంతం చేసినారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఈ యొక్క ఆపరేషన్ ముఖ్యంగా కుక్కల యొక్క సంతతిని నియంత్రించడానికి సరైన పరిష్కారం ఎందుకనగా వాటి యొక్క సంతతి పెరిగినట్లయితే వాటి వల్ల మనుషులకు వచ్చే ఇబ్బందులు (ఆరోగ్య సమస్యలు) చాలా ఎక్కువ అవకాశం ఉంటుంది కాబట్టి ఈ మధ్యకాలంలో ఎక్కువ సంఖ్యలో ప్రజలు వారి పెంపుడు జంతువులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవడానికి ముందుకు వస్తున్నారు అదే విధంగా వారు పెంచుకుంటున్న కుక్కలకు సంబంధించిన ఆరోగ్య నియమాలను పాటిస్తూ ఇతర మనుషులకు హాని తలపెట్టకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని భావిస్తున్నాం సోమవారం ప్రాథమిక పశు వైద్య కేంద్రం రామవరం నందు కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగింది ఈ యొక్క ఆపరేషన్ ని డాక్టర్ జి ఆనంద్ రావు పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ వి సంతోష్ పశు వైద్యాధికారి చంద్రుగొండ మండల్ పశు వైద్య సిబ్బంది యొక్క సహకారంతో పై తెలిపిన ఆపరేషన్ చేశారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించి ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ బాబా అన్నారు. మంగళవారం టి జేయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక అద్దె గృహాల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఈ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన సిఐ గారిని సన్మానించిన బిఆర్ఎస్వి నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(యం) పోలీస్ స్టేషన్‌కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ ఎస్.లింగయ్య గారిని ఆత్మకూరు పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు యాస మహేందర్ రెడ్డి,నాతి మల్లికార్జున్,కూరెళ్ళ వినయ్,మాద నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

సీజ్ చేసిన ఎస్ఐ యుగంధర్ రెడ్డి

**పెబ్బేరు ఆగస్టు05 (సి కే న్యూస్)**అక్రమంగా ఇసుక తరలిస్తున్న రాంపురం గ్రామానికి చెందిన మూడు ట్రాక్టలను పెబ్బేరు పోలీసులు మంగళవారం ఉదయం పట్టుకున్నారు.ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ మధు,కరుణాకర్ గౌడ్ మండలంలోని రంగాపురం బస్టాండ్ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆపి ఇసుకను తరలించడానికి అనుమతుల గురించి అడగగా వారు ఎలాంటి పర్మిషన్ కాగితాలు చూపించలేదు, పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన షేక్ నబీషా, డ్రైవర్ చాకలి ఉదయ్,ఓనర్ గుజ్జుల విష్ణు,భూపాణి రాజేష్ లపై



కేసు నమోదు చేసి మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మిగనూరు ఏపీయుడబ్ల్యూజె ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే





**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ ఆగస్టు 05,**ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయుడబ్ల్యూజె) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు లో జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం ఏపీయుడబ్ల్యూజె ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బీ శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్రగౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా బి. శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరణ చేసి ప్రేమియన్ని ప్రభుత్వమే చెల్లించాలి. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. పాత అక్రిడేషన్ లను పొడిగించకుండా కొత్త కార్డులు ఇవ్వాలి. రాష్ట్ర ,జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్లకు ప్రతినిత్యం కల్పించాలి.హెల్త్ స్కీమ్ ను పటిష్ట పరిచి సమస్యల పరిష్కారం కోసం పర్యవేక్షణ కమిటీని నియమించాలి. విశ్రాంత జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పెన్షన్ పథకాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలి. ప్రవేట్ విద్య సంస్థల లో పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలి. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలను ఈ ప్రభుత్వం అనుసరిస్తే జర్నలిస్టుల ఆగ్రహానికి గురి కాక తప్పదు.కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజె తాలూకా ప్రధాన కార్యదర్శి చిన్న ఆకుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు జలవాడి బాషా,జిల్లా సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాయవాది అష్రాఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమన్న, పట్టణ అధ్యక్షుడు జీబీ పరమేశ్వర , వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న, నాయకులు అశోక్, ఆవుల శ్రీనివాసులు,బాబు రాజు, శివ,జగదీష్, వెంకటాపురం నాగరాజు, తిరుమల వెంకటేష్, సిరాళ్ళ దొడ్డి రవి కుమార్,బాలాజీ , వీ రవి కుమార్, అనిల్ కుమార్, యల్లయ్య ఆచారి,మహేశ్వర రెడ్డి, సీ ఈరన్న, గాజుల వెంకటేష్, అబ్దుల్లా,లక్ష్మన్న, ఎం రాజు, నాగభూషణం, హరి,రహ్మాన్, సునీల్ కుమార్,ప్రసాద్, బనవాసి ఈరన్న, రంగన్న,మహానంది పాల్గొన్నారు

## పోలీస్ ఫలితాల్లో సత్తా చాటిన బీసీ కళాశాల వసతి గృహ విద్యార్థులు.



**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ ఆగస్టు 05,**కర్నూలు జిల్లా, ఎమ్మిగనూర్ పట్టణంలోని స్థానిక గుడికెల్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహం లోని ఆదోని కి చెందిన ఏడు మంది విద్యార్థులు కురువ వీరేష్, లక్ష్మన్న మల్లికార్జున, రజనీకాంత్, రామకృష్ణ నాయక్,యూసఫ్, సి వీరన్న లు ఎమ్మిగనూరు హాస్టల్ కు సంబంధించిన నలుగురు విద్యార్థులు, టీ మదిలేటి, ఎస్ రహంతుల్లా, కే కుమార్, డి మహేష్ కు చెందిన మంత్రాలయంఏఆదోని కి సంబంధించిన ముగ్గురు విద్యార్థులు తాయన్న, గురురాజు, హనుమంతు మొత్తం 14 మంది విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించి తమ సత్తాచాటినట్లు వసతి గృహ సంక్షేమ అధికారులు సి విశ్వనాథరెడ్డి, కె అబ్దుల్, అజీమ్ లు మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలియపారు ఈ సందర్భంగా వారిని సన్మానిస్తూ బీసీ హాస్టల్ విద్యార్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ హాస్టల్స్ అనేవి విద్యార్థులకు మంచి ప్లాట్ఫామ్స్ అని కావున అందరూ మంచిగా సద్వినియం చేసుకోవాలని తెలిపారు.

### ఎమ్మెల్యే చేతులు మీదుగా దేశాయ్ చెరువుకు జలహారతి.



**ఎమ్మిగనూరు, సి కే న్యూస్ ఆగస్టు 05,**నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలోని స్థానిక దేశాయ్ చెరువుకు మంగళవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి జలహారతి ఇచ్చారు. అనంతరం నీటిని దిగువకు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల చరిత్రలోనే కనివిని ఎరుగని అభివృద్ధి

- కేసీఆర్ కాళేశ్వరం పేరుతో తెలంగాణ సొమ్మును దోచుకున్నారని పీసీ ఘోష్ కమిషన్ నివేదిక తేల్చింది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:** తిరుమలాయపాలెం మండల చరిత్రలో కేవలం ఏడాదిన్నరలోనే సుమారు రూ.77 కోట్ల 50 లక్షలతో కనీవినీఎరుగని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేసుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో రూ.2 కోట్ల 20 లక్షలతో తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వరకు, రూ. 1కోటి 10 లక్షలతో తిరుమలాయపాలెం మామిళ్ళ కుంట నుండి ఈదుల చెర్వు వరకు పీఆర్ రోడ్ల నిర్మాణానికి మంత్రి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు .

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఐటీఐ కాలేజీలు మంజూరైతే అందులో ఒకటి తిరుమలాయపాలెంకు కేటాయించామన్నారు.
రూ. 26 కోట్లతో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయబోతున్నామని తెలిపారు. తిరుమలాయపాలెం ములకలపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 1 కోటి 50 లక్షలు, రూ.50 లక్షలతో సిసి రోడ్లు, రూ. 92 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లుతో పాటు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసుకున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు.

ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి, పేద ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అందుకే మూడోసారి అధికారంలోకి రాకుండా ప్రజలు చెంప చెల్లుమనిపించారని పేర్కొన్నారు.

కేసీఆర్ కాళేశ్వరం పేరుతో తెలంగాణ సొమ్మును దోచుకున్నారని ఎన్నికల ముందు చెప్పాం అది ఇప్పుడు నిజమని తేలిపోయిందన్నారు. సుమారు 16 నెలలు విచారణ తర్వాత పీసీ ఘోష్ కమిషన్ 665 పేజీల నివేదికలో కెసిఆర్ దోపిడీ వివరాలు స్పష్టంగా తెలియజేసిందన్నారు. పేదవారి నుంచి దోచుకున్న డబ్బులు ఖర్చు పెట్టడానికి మళ్లీ వస్తారని, ఆ డబ్బు తీసుకుని ప్రజలు ఇంకోసారి బీఆర్ఎస్ రెండు చెంపలు చెళ్లు మనిపించాలని ప్రజలను కోరారు.

అతి తక్కువ కాలంలోనే మన ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తూ, రాష్ట్ర ప్రగతి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, సన్నబియ్యంతో పాటు 5లక్షల నూతన రేషన్ కార్డులు ఇవ్వ డంతో పాటు 18లక్షల మంది కొత్త పేర్లు చేర్చామన్నారు.

ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, అర్హులైన పేదలందరికీ ఇంకా మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ధరణి పేదవారికి శాపంగా మారితే దాన్ని బంగాళాఖాతంలో వేసి భూభారతి తీసుకొచ్చామన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల దీవెనలు ఇందిరమ్మ ప్రభుత్వంపై ఉండాలని మంత్రి పొంగులేటి కోరారు.

# నిరుపేదలకు ఆహార భద్రత కార్డు ఒక వరం.





- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.
- ఎమ్మార్వో ధనియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 05,**భద్రాచలం ఎమ్మార్వో కార్యాలయం నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు.భద్రాచలం మండలంలోని ప్రజలకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన అర్హులకు ఎమ్మార్వో ధనియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా రేషన్ కార్డులు అందజేశారు.
ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ నిరుపేదలకు ఆహార భద్రత కార్డు ఒక వరం. ఆహార భద్రత కార్డు లేనిదే ప్రభుత్వం నుంచి అందే ఎన్నో సంక్షేమ పథకాలకు ఆహార భద్రత కార్డు ఒక కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ ప్రజలకు సన్న బియ్యం అందజేయడం తో ఆహార భద్రత కార్డు ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. అంతే కాకుండా బయట సన్న బియ్యం కొని తినే పరిస్తితి లేక చాలా ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారు. అందుకే ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకొని ప్రజల పక్షాన ఉంటూ సన్న బియ్యం నిరుపేదలకు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా పాత రేషన్ కార్డులు ఉన్నవారు వారి ఇంట్లో ఎవరి పేరు అయినా లేకపోతే రేషన్ కార్డు లో యాడ్ చేసుకోవచ్చు అని తన మాటలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో భద్రాచలం సివిల్ సప్లై డిటి . గుండి రాజులు , ఆర్ ఐ నరసింహారావు, భద్రాచలం ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది, భద్రాచలం రేషన్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి...

- మండల వైద్యాధికారి డా. ప్రవళిక




**పెబ్బేరు ఆగస్టు05 (సి కే న్యూస్)**1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని మండల వైద్యాధికారి డా.ప్రవళిక,పల్లె దవాఖాన డా.సుధారాణి సూచించారు.జాతీయ నులిపురుగుల నివారణపై మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు, ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రంలో నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను అందజేయాలని వైద్య సిబ్బందికి తెలిపారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ప్రవళిక మాట్లాడారు. నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని గ్రామాలలోని వైద్య సిబ్బందికి తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొనమని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ,పార్వతి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,తిరుపతయ్య,ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# కడిమెట్ల పి ఏ సి ఎస్ కు బెస్ట్ పెరఫార్మింగ్ అవార్డు..

- రాష్ట్ర మంత్రి చేతులు మీదుగా అవార్డు అందుకున్న..
- సొసైటీ అధ్యక్షులు కడిమెట్ల విరుపాక్షి రెడ్డి.

**ఎమ్మిగనూరు గ్రామీణ, సి కే న్యూస్ ఆగస్టు 05,**ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి ఎస్) కు రాష్ట్ర స్థాయిలో బెస్ట్ పెరఫార్మింగ్ అవార్డు వచ్చినట్లు సొసైటీ అధ్యక్షులు కడిమెట్ల వీరుపాక్షిరెడ్డి, సి ఈ ఓ దత్తాత్రేయ స్వామి తెలిపారు. సోమవారం సాయంత్రం విజయవాడ లో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి అచ్చంనాయుడు చేతులు మీదుగా బెస్ట్ పెరఫార్మింగ్ అవార్డు ను కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి ఎస్) అధ్యక్షులు కడిమెట్ల వీరుపాక్షిరెడ్డికి అందజేశారు.అనంతరం పి ఏ సి ఎస్ అధ్యక్షులు కడిమెట్ల వీరుపాక్షిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, టీడీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, భాస్కర్, సొసైటీ సి ఈ ఓ దత్తాత్రేయ స్వామి పాల్గొని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి అచ్చంనాయుడును, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ను శాలువా లతో ఘనంగా సన్మానించారు.



## జిల్లాలు మౌనం... వైసీపీలో ఏం జరుగుతోంది ?



వైసీపీ విపక్షంలోకి వచ్చిన దగ్గర నుంచి నిశ్శబ్దమే తాండవిస్తోంది. పార్టీ అధినాయకత్వం దిశా నిర్దేశం చేస్తూనే ఉంది. కానీ జిల్లాల్లో మాత్రం నాయకులు మౌన వ్రతం పాటిస్తున్నారు. పార్టీ ఆదేశాలను వారు మొక్కుబడిగా తీసుకుంటున్నారు. వైసీపీ అధినాయకత్వం అయితే మొత్తం 26 జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. అంతే కాదు పార్టీ కార్యక్రమాలను ఎక్కడికక్కడ ఎవరికి వారే రూపొందించుకోవాలని సూచించింది. స్థానిక సమస్యల ఆధారంగా ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటం చేయాలని కోరింది.

**నిరాశగానే సీన్ ఉందా :**
అయితే వైసీపీ అధినాయకత్వం నమ్మి పార్టీ పదవులు అప్పగించినా కూడా చాలా మంది మాత్రం వాటిని అలంకారప్రాయంగా చూస్తున్నారు అని అంటున్నారు. కొన్ని చోట్ల అయితే అధినాయకత్వం రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపు ఇచ్చినా వాటిని పెద్దగా చేసేందుకు ముందుకు రాలేదని అంటున్నారు. ఎటు చూసినా నిరాశగానే సన్నివేశం కనిపిస్తోంది అని అంటున్నారు. తమ ప్రాంతాలలో బలంగా ఉన్న కూటమి ప్రభుత్వాని ఎదిరించడానికి వైసీపీ నేతలు సిద్ధంగా లేరని అంటున్నారు. పైగా ఎవరికి వారు సొంత వ్యాపారాలు వ్యవహారాలలో బిజీగా ఉన్నారని అంటున్నారు.

**నివేదికలు చేరాయా :**
జిల్లాలలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో అని వైసీపీ అధ్యయనం చేయించిన నివేదికలు ఇపుడు అధినాయకత్వం వద్దకు చేరాయని అంటున్నారు. చాలా చోట్ల అయితే జిల్లాల బాధ్యులు చురుకుగా లేరని క్రియాశీలంగా కనిపించడం లేదని నివేదికల సారాంశంగా ఉంది అని అంటున్నారు. దాంతో క్యాడర్ కూడా నిస్తేజంగా ఉందని చెబుతున్నారు. దీంతో వైసీపీ అధినాయకత్వం పూర్తి స్థాయిలో ఆలోచనలో పడినట్లుగా చెబుతున్నారు.

**పూర్తి స్వేచ్ఛ ఇచ్చినా :**
మీకు మీరే పార్టీ యజమానులు. మీదే పార్టీ అని అధినాయకత్వం స్పష్టంగా చెప్పింది. మీరు పార్టీని ముందుకు తీసుకుని వెళ్ళాలి. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంది. దానిని అందిపుచ్చుకోవాలని కూడా సూచించారు. హైకాండ్ వైపు చూడవద్దని పై నుంచి ఆదేశాలు వచ్చేంతవరకూ ఆగవద్దని కూడా స్పష్టంగానే చెప్పారని అంటున్నారు. పార్టీ కమిటీలు అనుబంధ కమిటీలు అన్నీ పూర్తి చేసి ప్రతీ జిల్లాలో పార్టీని ధీటుగా నిలబెట్టాలని హైకమాండ్ కోరుతోంది. కానీ చాలా చోట్ల అయితే ఇవేమీ పెద్దగా జరగలేదని చెబుతున్నారు.

**భారీ మార్పులు ఖాయమా :**
ఈ నేపథ్యంలో నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్న హైకమాండ్ భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది అని అంటున్నారు. పార్టీ బాధ్యతల పట్ల పెద్దగా ఆసక్తి లేని వారు చురుకుగా జనంలోకి వెళ్ళలేని వారిని పక్కన పెట్టి అంకితభావంతో పనిచేసే వారికి నిబద్ధతో ఉండేవారికి చోటు కల్పించాలని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. చాలా జిల్లాల్లో చూస్తే మాజీ మంత్రులు సీనియర్ నేతలకే పార్టీ పగ్గాలు అప్పగించారు. మరి వీరిలో పార్టీ ఆదేశానుసారం పార్టీ నమ్మకం ప్రకారం పనిచేయని వారు ఉంటే కనుక వారిని తప్పించి కొత్తవారికి యువతకు చాన్స్ ఇస్తారని అంటున్నారు.

**గ్రౌండ్ లెవెల్ లో అలా :**
అయితే నాయకత్వాలు ఎంత మార్చినా గ్రౌండ్ లెవెల్ లో రియాలిటీస్ వేరుగా ఉన్నాయని అంటున్నారు. తమ వ్యాపారాలు వ్యవహారాలు వదులుకుని ఎవరూ ముందుకు రాని పరిస్థితి అని అంటున్నారు పైగా కూటమి చేతిలో నాలుగేళ్ళ అధికారం ఉంది. దాంతో ఎదురు నిలిచి గట్టిగా పోరాడితే అనవసర ఇబ్బందులు వస్తాయని భావిస్తున్నారు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం పట్ల అనుకున్నంత వ్యతిరేకత అయితే లేదని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే వైసీపీలో ఎలా ఉంది అంటే అధినేత జగన్ బయటకు వస్తేనే పార్టీ కనిపిస్తోంది. లేకపోతే గప్ చుప్ అన్నట్లుగానే సీన్ ఉంది అని అంటున్నారు.

## గల్లాకు పెద్ద సీటు గ్యారంటీనా ?



తెలుగుదేశం పార్టీలో రెండు సార్లు ఎంపీగా గెలిచారు. బలమైన సామాజిక నేపథ్యం ఉంది. రాజకీయంగా కూడా అంగబలం అర్థబలంతో ఉన్న వారు, వైసీపీ ప్రభంజనంలో సైతం 2019 గెలిచిన వచ్చిన ముగ్గురు ఎంపీలలో ఆయన ఒకరు. ఆయనే గల్లా జయదేవ్. గుంటూరు పార్లమెంట్ సీటు నుంచి 2014, 2019లలో గెలిచిన గల్లా జయదేవ్ 2024లో కూడా సీటు గ్యారంటీ. గెలుపు సైతం గ్యారంటీ. కానీ ఆయన తీసుకున్న ఒక షాకింగ్ డెసిషన్ వల్ల ఈ రోజు రాజకీయ త్రాసులో కిందన ఉండాల్సి వస్తోంది అంటున్నారు.

**సెంట్రల్ మినిస్టర్ జస్ట్ మిస్ :**
ఇదిలా ఉంటే గల్లా జయదేవ్ కి కేంద్ర మంత్రి చాన్స్ జస్ట్ మిస్ అని అంటున్నారు. ఆయన కనుక 2024లో పోటీ చేసి ఉంటే పెమ్మసాని చంద్రశేఖర్ స్థానంలో ఆయనే కేంద్ర మంత్రిగా అయి ఉండేవారు అని అంటున్నారు. కానీ రాజకీయంగా లక్ ని ఆయన అలా జార్చుకున్నారు అన చర్చ అయితే ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గల్లా జయదేవ్ పొలిటికల్ గా రీ ఎంట్రీ కోసం చూస్తున్నారు అన వార్తా కథనాలు వినిపిస్తున్నాయి

**మనసు మార్చుకున్నారా :**
ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేయను అని ఎన్నికల ముందు ఒక నిర్ణయం తీసుకున్నారు రాజకీయాలకు దూరం అని ప్రకటించారు. దాంతో చాలా మంది ఆశ్చర్యపోయారు. మంచి పొలిటికల్ కెరీర్ ని ఆయన వదిలేసుకుంటున్నారు అని కూడా అనుకున్నారు. మరో వైపు చూస్తే పరిశ్రమలు వ్యాపారాల గురించి ఆలోచించి ఆయన ఈ విధంగా డెసిషన్ కి వచ్చారు అని అంటున్నారు. దాంతో పాటు గత వైసీపీ ప్రభుత్వం తో వెక్స్ అయిపోయి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు.

**తప్పకుండా వస్తున్నారా :**
అయితే తాజాగా మీడియా కంటబడ్డారు. ఈ సందర్భంగా తన మనసులో మాటను బయటపెట్టారు. తప్పకుండా రాజకీయాల్లో రీ ఎంట్రీ ఉంటుందని కూడా స్పష్టం చేశారు. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను అన్నారు. అంటే టీడీపీ పెద్దలు ఆయన రాకకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు అని ప్రచారం సాగుతోంది. బలమైన రాజకీయ నేపథ్యం కలిగిన గల్లా కుటుంబం కనుక ఆయన మరోసారి తన రాజకీయ ఆసక్తిని ప్రదర్శిస్తే టీడీపీ పెద్దలు సుముఖంగానే ఉంటారు అని అంటున్నారు.

# వేగంగా తిరుగుతున్న భూమి.. అదే జరిగితే అనర్థం తప్పదు అంటున్న శాస్త్రవేత్తలు!



మానవ కార్యకలాపాల వల్ల వాతావరణంలో ఎన్నో మార్పులు సంభవిస్తున్నాయి. ఇప్పటికే ప్లాస్టిక్ వాడకం వంటి వాటి వల్ల ఓజోన్ పొర దెబ్బతినడం, వాతావరణంలో భయంకరమైన మార్పులు రావడం, సునామీలు, భూకంపాలు మనం చూస్తూనే ఉన్నాం. అయితే తాజాగా మరో విషయం అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇది చూస్తూ ఉంటే ఏదో ఊహించనిది జరగబోతోందని శాస్త్రవేత్తలు ఆశ్చర్యపోతున్నారు. అసలు విషయం ఏమిటంటే.. భూమి చాలా వేగంగా తిరుగుతోందట. అయితే భూమి తన చుట్టూ తాను తిరగడానికి 24 గంటల సమయం పడుతుంది.అలా ఈ 24 గంటల సమయాన్ని ఒక రోజుగా లెక్కిస్తారు. అయితే ప్రస్తుతం భూమి ఇప్పుడు ఉన్న వేగం కంటే మరింత వేగంగా తిరుగుతోందని తెలియజేస్తున్నారు. అంతేకాదు భూమి ఇలా ఫాస్ట్ గా తిరగడం వల్ల ఒక రోజులో కొంత వ్యవధి తగ్గుతోందని అంటున్నారు. మరి భూమి ఇలా వేగంగా తిరిగితే మానవాళికి ఏదైనా ముప్పు ఉందా ? శాస్త్రవేత్తలు ఎందుకు ఆందోళన పడుతున్నారు? అనేది ఇప్పుడు చూద్దాం. శాస్త్రవేత్తలు ఎప్పుడూ ఏదో ఒక ప్రయోగం చేస్తూనే ఉంటారు. అందులో భాగంగా తాజాగా భూమిపై చేసిన ఓ పరిశోధనలో షాకింగ్ విషయం తేలింది. అదేంటంటే భూమి వేగంగా తిరగడం వల్ల రోజులో కొంత టైమ్ కోతకు గురవుతుందని తెలియజేశారు. అయితే దీనివల్ల రోజుల సమయం తగ్గుతోందని చెబుతున్నారు.అంటే ఒక రోజులో 1.3 నుండి 1.5 మిల్లీసెకండ్లు తగ్గుతుందట.అయితే ఈ తక్కువ సమయం మన రోజువారి పనులకు ఎలాంటి ఆటంకం కలిగించకపోయినప్పటికీ సైంటిస్టులు మాత్రం ఈ పరిణామంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..
ఎందుకంటే ఇది ఇలాగే కొనసాగితే ముందు ముందు అనర్థాలు తప్పవని అంటున్నారు. అయితే ఇంతకుముందు జూలై నెలలో 9, 22 ఈ రెండు రోజుల్లో కొన్ని మిల్లీ సెకండ్లు తగ్గాయి. ఇక తాజాగా ఈరోజు అనగా ఆగస్టు 5న కూడా మరొకసారి రోజులో 1:25 మిల్లీ సెకండ్లు తగ్గాయి. అయితే భూమి ఇంత ఫాస్ట్ గా తిరిగితే అటామిక్ క్లాక్, సోలార్ టైం మధ్య తేడా ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భూమి వేగంగా తిరగడం గురించి అంతర్జాతీయంగా ఒక చర్చ నడుస్తోంది. 2035 నాటికి నెగిటివ్ లీప్ సెకండ్ ని తీసివేయాలని చర్చించుకుంటున్నారట. కానీ ఇలా తీసివేస్తే కొత్త సమస్యలు తలెత్తుతాయని సైంటిస్టులు అంటున్నారు. గతంలో అంటే 1972 సంవత్సరంలో 27 పాజిటివ్ లీప్ సెకండ్ లను యాడ్ చేశారు. దానివల్ల అప్పట్లో ఎన్నో ఇబ్బందులు తలెత్తాయి.
భూమి వేగం పెంచడానికి కారణం ఏంటంటే..చంద్రుడు భూమధ్యరేఖకు దూరంగా ఉన్నప్పుడు చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావం భూమిపై తక్కువగా ఉంటుంది.దీనివల్ల భూమి ఫాస్ట్ గా తిరుగుతుంది అని తెలుస్తోంది. అలా ఇప్పటికే జూలై 9,22వ తేదీలలో కూడా ఇలాగే జరిగింది. తాజాగా ఆగస్టు 5న కూడా జరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ రోజున 1.66 సెకండ్ల సమయం తగ్గనుంది అని సమాచారం.

# ఇదేం దరిద్రం.. భారతీయ ప్రతిభావంతురాలి బొట్టుపై ట్రోల్స్



అమెరికాలో ఉన్నత పదవికి ఎన్నికైన భారతీయ మూలాలున్న ప్రతిభావంతురాలిని ప్రశంసించాల్సింది పోయి, ఆమె నుదుటిపై బొట్టు పెట్టుకుందని విమర్శించడం, ట్రోల్ చేయడం చాలా బాధాకరమైన విషయం. ఇది ఒక వ్యక్తి ప్రతిభను కాకుండా, ఆమె జాతి, రంగు, ఆచారాలను చూసి విమర్శించే సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం.

**మధుర శ్రీధరన్ ప్రతిభకు ప్రతీక**
ఒహైయో రాష్ట్ర 12వ సోలిసిటర్ జనరల్‌గా నియమితులైన మధుర శ్రీధరన్, భారతీయ మూలాలున్నప్పటికీ అమెరికాలో పుట్టి పెరిగిన వ్యక్తి. ఆమె ఎంఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఎన్‌వైయు ) స్కూల్ ఆఫ్ లాలో జ్యూరిస్ డాక్టర్ పట్టా పొందారు. ఆమెకున్న అపారమైన ప్రతిభ, వాదన నైపుణ్యం ఆమెను ఈ ఉన్నత స్థాయికి చేర్చాయి.

**ట్రోల్స్‌కు కారణం బొట్టేనా?**
ఆమె నియామకం గురించి అటార్నీ జనరల్ కార్యాలయం అధికారికంగా ట్వీట్ చేసిన వెంటనే, సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. కొందరు "ఒక భారతీయురాలిని సొలిసిటర్ జనరల్‌గా ఎందుకు నియమించారు?" అని ప్రశ్నించగా, మరికొందరు "బొట్టు పెట్టుకుని వచ్చిందంటే ఇది అమెరికా దౌర్భాగ్యం" అని, "ఇండియన్స్ ఉద్యోగాలు ఎలా లాక్కుంటున్నారు!" అని తీవ్రంగా విమర్శించారు.

**అటార్నీ జనరల్ గట్టి సమాధానం**
ఈ విమర్శలపై ఒహైయో అటార్నీ జనరల్ డేవ్ యోస్ట్ స్పందిస్తూ, "ఆమె అమెరికాలోనే పుట్టింది. ఆమె అమెరికా పౌరురాలు. అద్భుతమైన న్యాయవాది. సోలిసిటర్ జనరల్ పదవికి ఆమె సరైన అభ్యర్థి. ఆమె బొట్టు, రంగు, పేరుతో మీకు ఇబ్బంది ఉంటే, సమస్య ఆమెలో కాదు... మీ ఆలోచనల్లోనే ఉంది!" అని ఘాటుగా బదులిచ్చారు.

**మనం గ్రహించాల్సిన విషయం**
ఈ సంఘటన అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఇంకా జాతి వివక్ష భావాలు ఉన్నాయని మరోసారి రుజువు చేసింది. నుదుటిపై బొట్టు పెట్టుకోవడం ఒక వ్యక్తిగత ఆచారం, సాంస్కృతిక చిహ్నం. దానిని ఆధారంగా చేసుకుని ఒక ప్రతిభావంతురాలిని విమర్శించడం మూర?పు చర్య. సమాజం అభివృద్ధి చెందాలంటే, వ్యక్తి సామర్థ్యం, అంకితభావం, ప్రతిభలే ముఖ్యమైనవి. బొట్టు పెట్టుకుందని, భారతీయురాలని ఒక ప్రతిభావంతురాలిని చిన్నచూపు చూడటం చాలా తప్పుడు ఆలోచన.మధుర శ్రీధరన్ తన ప్రతిభ, నైతికతతో ఈ పదవిని గౌరవిస్తూ, ట్రోల్స్‌కు తగిన సమాధానం చెప్పాలని ఆశిద్దాం.

# క్లౌడ్ బరెస్ట్ : ఉత్తరాఖండ్ లో వినాశనం..





ఉత్తరాఖండ్‌లో మరోసారి ప్రకృతి విలయం సంభవించింది. ఉత్తర కాశీ జిల్లాలో కుండపోత వర్షాల కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగి ప్రవహించడంతో ధరాలీ, ఖీర్‌గడ్ గ్రామాలు పూర్తిగా నీట మునిగాయి. ఈ హఠాత్తుగా సంభవించిన ప్రకృతి విపత్తులో వందలాది ఇళ్లు, హొటళ్లు, దుకాణాలు ధ్వంసమయ్యాయి.

**భీకర వరదల్లో నలుగురు మృతి, 60 మంది గల్లంతు**
ఈ విపత్తులో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. 60 మందికి పైగా గల్లంతయ్యారు. దీంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇంకా పలువురు మట్టి, శిథిలాల కింద చిక్కుకుపోయి ఉండొచ్చని భయపడుతున్నారు. నదిలో వచ్చిన అకస్మాత్తు వరదల వల్ల ఇళ్లు, రహదారులు కొట్టుకుపోయాయి. రోడ్లన్నీ మట్టితో, రాళ్లతో నిండిపోయాయి.

**సహాయక చర్యల్లో నిమగ్నమైన బృందాలు**
సమాచారం అందిన వెంటనే సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు మొదలుపెట్టాయి. వరదల్లో గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరంగా కొనసాగుతోంది. పర్వతాల నుంచి సునామీలా దూసుకొచ్చిన వరద నీరు ప్రజల్లో భయాందోళనలు సృష్టించింది. ప్రస్తుతం సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి.

**సీఎం ధామి స్పందన, కేంద్రం భరోసా**
ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరిస్థితిని సమీక్షిస్తూ సీనియర్ అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నారు. "ధరాలీలో జరిగిన నష్టం చూసి చాలా బాధ కలిగింది. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాం. వారికి అన్ని విధాలా సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు.
కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి ధామికి ఫోన్ చేసి వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం తరఫున అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలను కాపాడటమే మా మొదటి ప్రాధాన్యత. కేంద్రం అన్ని విధాలా రాష్ట్రానికి అండగా ఉంటుంది" అని ట్వీట్ చేశారు.
ఇదిలా ఉండగా, వాతావరణ శాఖ మరో కొన్ని రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదుల వద్దకు వెళ్లకూడదని అధికారులు సూచించారు.

## కొడాలి నానిపై వేలాడుతున్న కేసుల కత్తి..ఎప్పుడైనా అరెస్టంటూ?

మాజీ మంత్రి కొడాలి నాని అరెస్ట్ ఎంతో దూరం లేదని ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తడంతో ఆయన ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉంటున్నారు. ఇటీవల కొడాలి నానికి గుండెకు సంబంధించిన ర్జరీ జరిగింది. ఇప్పటికీ ఆయన పూర్తిగా కోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. బయటకు వచ్చినప్పుడు, పోలీస్ స్టేషన్ కు సంతకాలు పెట్టేందుకు వచ్చినప్పుడు కూడా ఆయన బెల్టు తో వస్తున్న ఫొటోలను కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు గుడివాడ నియోజకవర్గంలోతొలి సారి ఓటమి పాలయి కొడాలి నాని నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటున్నారు.

**తిరుగులేదని భావించి...**

గుడివాడలో గెలుపునకు తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని అదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని కొడాలి నాని ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలి నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీ అది అతి విశ్వాసం అన్నది తేలిపోయింది. అయితే అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఇటు అసెంబ్లీ సమావేశాల్లోనూ, అటు మీడియా సమావేశాల్లోనూ, టీవీ ఇంటర్వ్యూల్లో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నేతలు మర్చిపోలేకపోతున్నారు. ఆయనను అరెస్ట్ చేయాల్సిందేనంటూ టీడీపీ సోషల్ మీడియాలో ఎక్కువగా డిమాండ్ వినిపిస్తుంది.

**టీడీపీ నుంచి తొలిసారి గెలిచి...**

2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి నాని ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళ్లు మంత్రిగా పనిచేశారు. గుడివాడలో తనకు తిరుగులేదని భావించిన కొడాలి నాని ప్రత్యర్థులను ఒక ఆటాడుకున్నారు.దీంతో అధికారం కోల్పోయిన తర్వాత కొడాలి నాని అనుచరులు వరసగా అరెస్ట్ అవుతున్నారు. అన్ని కేసులు బయటకు తీసి పోలీసులు వరస బెట్టి అరెస్ట్ లు చేస్తున్నారు. తర్వాత వంతు కొడాలి నానిదేనని అంటున్నారు.

**మరో కేసు నమోదు కావడంతో...**

తాజాగా మాజీ మంత్రి కొడాలి నానిపై మరో పోలీసు కేసు నమోదయింది. విశాఖ త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. చంద్రబాబు నాయుడుతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంజనా ప్రియ అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబుతో పాటు వారి కుటుంబ సభ్యులను కించపర్చే విధంగా పోస్టులు పెట్టారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ మంత్రి కొడాలి నాని పై పోలీసులు కేసు నమోదు చేసి గుడివాడలోని ఆయన ఇంటికి వెళ్లి 41 సీఆర్పీసీ సెక్షన్ కింద నోటీసులు జారీచేశారు. విచారణకు రావాలని కోరారు. అయితే కొడాలి నాని గుడివాడలో లేకపోవడంతో ఇంటివద్ద ఉన్న నాని మనుషులకు ఆ నోటీసులు అందచేసినట్లు తెలిసింది. ఈ కేసులో కొడాలి నానిని అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువగా ఉందని కృష్ణా జిల్లాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!

వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొక్కోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.



# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బోహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు


**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

**అధిక రక్తపోటుతో అధిక ముప్పు**

**పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే**

**చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు**



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# జాబ్స్ రిక్రూట్ చేస్తుందట.. లింక్‌డ్ ఇన్‌లో 'సయ్యారా' నటి ప్రొఫైల్



ఐశ్వర్య రాజేష్ గోల్డెన్ ఆరా ప్రకాశవంతంగా మెరిసింది

అనీత్ పద్దా .. ఇటీవల గూగుల్ ట్రెండింగ్‌లో ఉన్న పేరు ఇది. నటించిన తొలి సినిమాతోనే ఓవర్ నైట్ సెన్సేషన్ గా అవతరించిన ఈ బ్యూటీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా యువతరం హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. అద్భుతమైన అందం, దానికి మించిన అభినయంతో ఈ భామ కుర్రకారులో గుబులు రేపుతోంది.

అనీత్ పద్దా- అహాన్ పాండే జంటగా మోహిత్ సూరి తెరకెక్కించిన %-%సయ్యారా%-% బాక్సాఫీస్ వద్ద హవా సాగిస్తూ 300 కోట్ల క్లబ్ లో అడుగు పెట్టడానికి ఇంచి దూరంలో మాత్రమే ఉంది. ఇప్పటికే దాదాపు రూ. కేవలం 15 రోజుల్లో 297 కోట్ల నికర వసూళ్లను సాధించిందని ట్రేడ్ చెబుతోంది. డే -16 ఈ ప్రేమకథా చిత్రం చరిత్ర పుటల్లోకి ఎక్కబోతోంది. ఇప్పటికే ఈ సినిమా దిగ్గజ హీరోల సినిమాల రికార్డులను వేటాడుతోంది. సల్మాన్ ఖాన్ నటించిన సుల్తాన్, బజరంగీ భాయిజాన్ , టైగర్ జిందా హై రికార్డులకు చేరువవుతోంది. ఇటీవలే షాహిద్ నటించిన కబీర్ సింగ్, దీపిక పదుకొనే నటించిన పద్మావత్, హృతిక్ నటించిన వార్, విక్కీ కౌశల్ నటించిన ఊరి రికార్డులను కూడా తిరగరాసింది.

**ప్రొఫైల్‌లో భవిష్యత్ లక్ష్యాలు:**

ఓవైపు సయ్యారా రికార్డుల గురించి చర్చిస్తుండగానే, మరోవైపు నవతరం నటీనటులు అహాన్ పాండే, అనీత్ గురించిన ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇప్పుడు అనీత్ పద్దా లింక్డ్ఇన్ ప్రొఫైల్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. లింక్‌డ్ ఇన్‌లో అనీత్ తన విద్యాభ్యాసం సహా భవిష్యత్ లక్ష్యాల గురించి ప్రస్థావించడం ఆసక్తిని కలిగించింది.

**జాబ్స్ రిక్రూట్ చేస్తాను:**

లింక్‌డ్ ఇన్ ప్రొఫైల్ లో ఇలా రాసి ఉంది. "నేను ప్రస్తుతం జీసస్ అండ్ మేరీ కాలేజీలో మూడవ సంవత్సరం విద్యార్థిని.. పొలిటికల్ సైన్స్, ఇంగ్లీషులో స్టడీ కొనసాగుతోంది. స్టడీస్‌తో పాటు, నేను చిత్ర పరిశ్రమలో సమాంతర ప్రయాణాన్ని ప్రారంభించాను" అని రాసింది. వ్యక్తిగత అభివృద్ధికి సాధనంగా విద్య ప్రాముఖ్యతను విశ్లేషిస్తూనే, నటనపై నా



మక్కువ పెంచుకోవడం మంచి ఫలితాన్నిచ్చిందని కూడా అనీత్ తెలిపింది. అంతేకాదు హెచ్.ఆర్ గా పని చేస్తూ జాబ్ రిక్రూట్ మెంట్స్ చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని అనీత్ తెలిపారు. సినీపరిశ్రమలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తులు నన్ను సవాల్ చేసే అమ్మాయిగా సన్నద్ధం చేసారని కూడా ఇందులో ఆనందం వ్యక్తం చేసారు. ఇంటర్న్ షిప్‌లు, పరిశోధనలో వృద్ధితో మరింత ముందుకు సాగుతాను. అర్థవంతమైన సానుకూల మార్పును కొనసాగిస్తానని అనీత్ రాసారు.


**మరో మూడేళ్లు చాలా జాగ్రత్త:**

అనీత్ లింక్ డ్ ఇన్ ప్రొఫైల్ చూశాక.. ఒక సాధారణ అమ్మాయి ఇలాంటి అసాధారణ విజయాన్ని కలలో కూడా ఊహించి ఉండదని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అనీత్ పద్దా దేశవ్యాప్తంగా ఉన్న యువతరం కలల రాణిగా మారింది. ఎందరికో స్ఫూర్తిని నింపుతోంది. తెలివైన వారు కష్టపడి పని చేసేవారే ఇక్కడి వరకూ వస్తారు. మీలాగా నటనలోకి రాకపోయి ఉంటే, వేరే రంగాలలో ఎదిగిన వారు ఇక్కడ ఉంటారు అని కూడా కొందరు లింక్ డ్ ఇన్ ప్రొఫైల్ పై వ్యాఖ్యానించారు. అనీత్ కి ఇంకా మంచి పాత్రలు లభించాలని, రాబోయే మూడు సంవత్సరాలు అత్యంత కీలకమని కొందరు వ్యాఖ్యానించారు.




దివ్య భారతి పసుపు రంగులో స్టన్స్ చేస్తూ, కింగ్‌స్టన్ యొక్క థ్రిల్స్‌కి జీవం పోసింది

## ఏంది సామి అరాచకం.. ఒక్క పాటతో ఈ రేంజ్ హైపా



ఏ సినిమాకైనా టీజర్, ట్రైలర్ తో హైప్ క్రియేట్ అవుతుంది. కానీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రం అందుకు పూర్తిగా భిన్నం. ఆయన లీడ్ రోల్ లో డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమాకు వేరే లెవెల్ లో హైప్ క్రియేటైంది. అదంతా టీజర్ తోనో, ట్రైలర్ తోనో కాదు.. కేవలం ఒక్క పాటతోనే. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి శనివారం ఓ పాట రిలీజైంది. ఇది సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసింది. అలా తొలి పాటతో ఓజీ ప్రమోషన్లు షురూ అయ్యాయనే చెప్పుకోవాలి.అయితే ఆ పాట రిలీజ్ విషయంలో మేకర్స్ తొలి నుంచీ ఓ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకెళ్లారు. శనివారం ఈ పాట రిలీజ్ చేస్తున్నామని చెప్పి.. మ్యూజిక్ డైరెక్టక్ థమన్ కొంతమేర సోషల్ మీడియాలో ప్రమోషన్స్ చేశారు. డైరెక్టర్ తో పాట లీక్ అయ్యిందని చేసిన ఫ్రాంక్ కాల్ ఇందులోని భాగమే. అలా పవర్ స్టార్ ఫ్యాన్స్ మూడ్ ను హరిహర వీరమల్లు రిజల్ట్ నుంచి బయట పడేశారు. ఈ విధంగా పాటపై ఫుల్ బజ్ క్రియేట్ చేశారు.మొదట్నుంచీ అంచనాలు ఉన్నట్లే థమన్ ఈ పాటను గ్రాండ్ గా డిజైన్ చేశారు. మ్యూజిక్, పాట లిరిక్స్, బీజీఎమ్ తో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించారు. ఒక్క పాటతో సోషల్ మీడియాను షేక్ చేశారు. థమన్ అందించిన మ్యూజిక్ వేరే లెవెల్ ఉందంటూ ఫ్యాన్స్ సైతం ఫుల్ సాటిఫై అయ్యారు. ఇక ఈ పాటకు థియేటర్లు బద్దలవడమే ఆలస్యం అంటూ కామెంట్లు చేస్తున్నారు.

ఈ పాటతో ఓజీ పై హై లెవెల్ బజ్ క్రియేట్ అయ్యింది. సోషల్ మీడియాలో పవన్ స్టార్ ఫ్యాన్స్ హంగామా వేరే లెవెల్ లో ఇంది. 24 గంటల్లోనే ఈ పాటకు 6.5 మిలియన్ వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది టాప్ ట్రెండిగ్ లో కొనసాగుతోంది. మరోవైపు సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమా ట్రైలర్ కూడా నిన్నే రిలీజ్ అయ్యింది. ఆ ట్రైలర్ కు ధీటుగా ఈ ఓజీ పాట ట్రెండింగ్ లో ఉంది. ఇది చూసిన నెటిజన్లు ఏంది ఒక్క పాటతో ఇంత హైప వస్తుందా అని షాక్ అవుతున్నారు. ఇక ఈ పాట థియేటర్లలో రచ్చ రచ్చ చేస్తుందని ఇప్పటికే ఫ్యాన్స అంచనాలు పెంచుకుంటున్నారు. కాగా, సుజిత్ తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ సంగీతం అందిస్తుండగా.. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.